# కొండారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష దేవి.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్17:** మండలంలో వి.రామన్నపాలెం పంచాయతీ వెలగపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ కోండ్ల సుబ్బయ్యమ్మ భర్త ప్రస్తుత దేవీపట్నం మండల ఉపాధ్యక్షులు కొండల చిన్న కొండారెడ్డి వెలగపెల్లి కాలవ వద్ద నాచు పట్టడంతో జారి పడిపోవడం జరిగింది.తలకి బలమైన గాయం కావడంతో రంపచోడవరం ప్రభుత్వాసుపత్రి నుండే రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స కొరకు వెళ్లారు.అనంతరం తమ గ్రామానికి చేరుకున్న సీనియర్ నాయకుడు కొండారెడ్డిని ఇంటివద్ద రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి మర్యాదపూర్వకంగా పరామర్శించారు.త్వరగా ఆరోగ్యవంతంగా కోల్కొని, పార్టీ కార్యకలాపాలలో పాల్గొనాలని,మండలంలో తెలుగుదేశం పార్టీని దగ్గరుండి నడిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాముగండి మాజీ సర్పంచ్ కోసు అచ్చిబాబు,మాజీ ప్రధాన కార్యదర్శి మోహన్,యూనిట్ ఇంచార్జ్ సత్యం రాజు, పాల్గొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | ఏలూరు

## రామాయణం వంటి దివ్య గ్రంధాన్ని అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :** భారత ఇతిహాసాలకు సంబంధించి ఆదికావ్యంగా చెప్పుకునే రామాయణ గ్రంథాన్ని ఈ సమాజానికి అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.ఆదికవి వాల్మికి జయంతిని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..బీసీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా ఋషిగా మారి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమని మహర్షి వాల్మీకి జీవిన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పెద్దాపురానికి చెందిన రచయిత్రి, గాయిని బి.నాగమణి పాడిన “విశిష్ట వాల్మీకి మహర్షికి- వందనం”..అంటూ పాడిన పాట ఆహుతులను ఆకట్టుకుంది.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు ఎం.సుబ్బారావు, ఎన్. రాజేశ్వరి, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతుల శాఖ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా వాల్మీకి మహర్షి జన్మదిన వేడుకలు.

### వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల అలంకరించిన కలెక్టర్.





**అమలాపురం పెన్ పవర్,స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 17:** మహా ఇతిహాసమైన రామాయణాన్ని వ్యక్తిత్వపరంగా రాముడు సుగుణాలను సీతమ్మ గొప్పదనాన్ని గ్రంథస్థం చేసి మానవాళికి అందించింది మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం వాల్మీకి మహర్షి జన్మదిన వేడుకలను కలెక్టరేట్ నందు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగాలు, కాల ధర్మాలు మారుతున్న జీవనవేగం పెరుగుతున్నప్పటికి నేటికీ వాల్మీకి రామాయణం, ధర్మపారాయణులకు దారి చూపుతూనే ఉందన్నారు. మానవ జీవనానికి ఆదర్శప్రాయుడైన శ్రీరాముడి లోకోత్తర చరిత్రను వాల్మీకి రామాయణం రూపంలో వ్రాసి కవులందరికి మూల కవిగా పేరొందారన్నారు. వాల్మీకి మహర్షి ఆశయాలు, ఆలోచనలు త్రికర్ణశుద్ధిగా ఆచరించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. శ్రీరాముడు చరిత్ర కావ్యంగా అవిర్భవించిందే వాల్మీకి రామాయణమని, మానవుడి ధార్మిక జీవన విధానం ఎలా ఉండాలో తేల్చి చెప్పిన మహాకవి వాల్మీకి మహర్షి అన్నారు. కవిగా వాల్మీకి భారతీయ సాహిత్యానికి దారి చూపారన్నారు.వాల్మీకి రత్నాకరుడు, ప్రాచేతనుడు, ముని శ్రేష్టుడనే నామాలతో పిలిచేవారని, నారద మహర్షి వల్ల చెడు వ్యసనాల నుండి పరివర్తనం చెందిన వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించారన్నారు. ధర్మం కోసం, ధర్మనిష్టలో జరిగే సంఘర్షణలో మంచి వైపు నిలబడటంకోసం ఆడిన మాట తప్పకుండా ఉండటం కోసం, స్నేహం విలువలు తెలుసుకోవడం కోసం ప్రతి ఒక్కరు రామాయణాన్ని తప్పని సరిగా చదవాలన్నారు. మహర్షికి సంబందించి కథనాలు నేడు ఎంతో ప్రాచుర్యం పొంది ప్రచారంలో ఉన్నాయన్నారు. గిరిజనులు ప్రతి ఒక్కరూ వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో పయనించాలన్నారు. లోకానికి వెలుగు చూపిన మహనీయుడు వాల్మీకి అన్నారు. వాల్మీకి వారసులు జయంతిని అధికారికంగా జరుపుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావించాలన్నా రు. గిరిజన తెగలలో గుర్తింపు పొందినది వాల్మీకి తెగని, రాముడు ఆచార వ్యవహారాలు పుస్తక రూపంలో రామాయణంగా వాల్మీకి వివరించడంలో సఫలీకృతం అయ్యాడన్నారు. వాల్మీకులే కాదు భారతీయులందరూ వాల్మీకి మహర్షి జయంతిని రామాయణ కథ ఉత్సవాలుగా నిర్వహించుకోవాలన్నారు. రామాయణ కథ ఇప్పటికీ పాత్రః చిరస్మరణీయమేనని వాల్మీకి రచించిన రామాయణం ఒక కావ్యం మాత్రమే కాదని మానవ జీవితానికి ఓ దిక్సూచి అన్నారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాల్మీకి స్పృశించని శాస్త్రం ఏది లేదని రామాయణాన్ని చదివితే అర్థమవుతుందన్నారు. వాల్మీకి దారి దోపిడీలు చేస్తున్న సమయంలో సప్తరుషుల భోధన వల్ల మహర్షిగా మారాడని పురాణగాథ చెబుతోందన్నారు. వాల్మీకి మనిషిని మలిచిన మహర్షిగా నిలిచాడన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం నిత్యజీవన పారాయణమని, ఆధ్యాత్మిక స%శీ%పదని రామాయణం రచన చేసిన వాల్మీకి మహర్షి దన్యజీవన్నారు. రామాయణ కావ్యాన్ని అనేక మంది రచయితలు వ్రాసినప్పటికి వాల్మీకి రచించని రామాయణం ఒక ప్రామాణిక ఇతిహాస గ్రంథంగా మన్ననలు పొందిందన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టీ వి ప్రసాద్ మాట్లాడుతూ రామాయణం కటుంబ వ్యవస్థ విశిష్టతను చాటి చెబుతోందన్నారు. రామాయణంలో పాత్రలన్నీ నిత్య జీవితంలో ఎక్కడో ఒక చోట దర్శనమిస్తూనే ఉ%శీ%టాయన్నారు. వాల్మీకి ఎటువంటి పెద్ద చదువులు చదవకపోయిన రుషుల జ్ఞానోదయంతో బ్రహ్మదేవుని ఆజ్ఞతో వాల్మీకి రామాయణాన్ని వేలాది శ్లోకాలతో రచించారన్నారు. వాల్మీకులందరూ చదువును ఆయుధంగా ఎంచుకొని రాజ్యాంగబద్ద రిజర్వేషన్లు ద్వారా ఉన్నతంగా జీవించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వాల్మీకి జయంతోత్స వాల నిర్వహించాలని ఆదేశించిందని, శ్రీరాముని దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికల కవి అన్నారు. రామాయణ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు మానవాళి విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. ఆదికవి మహర్షి వాల్మీకి జన్మదిన అందరికీ పర్వదినమన్నారు. నేటి సమాజానికి వాల్మీకి బోధనలు మార్గనిర్దేశమన్నారు. రామాయణాన్ని మధుర కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడన్నారు. ధర్మపాలన కోసం రామాయణాన్ని ప్రామాణికంగా తీసుకోవడం జరిగిందన్నారు. వాల్మీకి బోయ కులంలో జన్మించి రామాయణ రచన ద్వారా ఆదికవిగా పేరు గాంచారన్నారు. రామాయణ సృష్టికర్త వాల్మీకి శ్రీరాముని చరిత్ర తన రామాయణం ద్వారా సకల మానవాళికి అందించిన మహనీయుడన్నారు. రామాయణం వంటి మహా గ్రంథాన్ని మానవాళికి అందించిన గొప్ప రచయిత అన్నారు. భారత సనాతన ధర్మ వారధిగా, రామాయణ కావ్య రచన సారధిగా, రామరాజ్యమే నేటి పాలనకు ఆదర్శంగా అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. తాళ్ళరేవు చెందిన శీలం శ్రీను వాల్మీకి వేషధారణతో ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ బాలుడిని అభినందించారు. .ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వర రావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, సహాయ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ దొర, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్ రాధా కృష్ణ , విజయ్, సాయిరాం జానకి, అనురాధ, కామేశ్వరి కలెక్టరేట్ సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు

## బాపూజీ కలలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: రాష్ట్ర మంత్రి నిమ్మల

### రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు.



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -17:** పూజ్య బాపూజీ కన్న కలలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసించి టిడిపి, జనసేన, బిజెపి కూటమికి అత్యధిక మెజారిటీతో పట్టం కట్టారు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.గురువారం పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో రూ.10 లక్షలు, మేడపాడులో. రూ 20 లక్షల నిధులతో సిసి రోడ్లుకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ.రూ.14 లక్షల కోట్లు లోటు ఉన్నను సంక్షేమం, అభివృద్ధికి నిధులు కొరత లేదని, దశలవారిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతామని అన్నారు. ప్రజలు మనోభావాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సమర్ధ వంతంగా పనిచేస్తుందని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం బ్రాందీ బాటిల్ క్వార్టరు 70 రూపాయలును రూ 250 రూపాయలు పెంచి నాసిరకం అమ్మి నిరుపేదల జీవితాలతో ఆడుకుని, అనారోగ్యం పాలు చేసి జేబులు నింపుకున్నారన్నారు. బ్రాందీ షాపులు,డిస్టీలరీలు, అన్ని స్వంతంగా నడిపి 30 నుండి 40 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం నేతలు జేబులు నింపుకున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంబంధం లేకుండా పారదర్శకంగా బ్రాందీ షాపులను కేటాయించి కేవలం దరఖాస్తులు రుసుం మాత్రమే 1800 వందల కోట్ల రూపాయలు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమ అయిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని ల్యాండు టైటిల్ యాక్టు రద్దు, రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం డబ్బులు మన ప్రభుత్వంలో రైతులకు చెల్లించామని తెలిపారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో మన రాష్ట్రానికి పరిశ్రమలు నెలకొల్పడానికి అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయని ఇది మంచి శుభ పరిణామం అన్నారు. రానున్న ఐదేళ్లలో యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాస రావు, కలవకొలను దుర్గా రామస్వామి, సి.హెచ్. వెంకట నారాయణ, రామాయణం త్రిమూర్తులు, జి. వెంకటరత్నం,తహాశీల్దారు జి.పవన్, యంపిడివో యన్.ప్రేమాన్విత, ఏఈలు వై.వి.ఆర్.నాగేశ్వరరావు, యం.సురేష్ బాబు,వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచులు మేడిది విజయ జ్ఞానమణి, గంటా శాంత కుమారి, యంపిటిసి సభ్యులు దేగల సూర్య ప్రభ,మానుకొండ సోమరాజు, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరి కిషోర్,ఆరిమిల్లి రామ శ్రీనివాసు,చిట్టూరి సీతారామాంజనేయులు, తాళ్ళ నాగరాజు,మాత రత్నం రాజు, పీతల శ్రీనివాసు,తాళ్ళ నాగరాజు, తాడి శశిధర్, పెనుమత్స రామభద్రి రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, చిలుకూరి బాలాజీ,చెరుకూరి అంజిబాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామనాయకులు,ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పది రూపాయలు నాణెం చెల్లుబాటు లో ఎటువంటి అపోహలు వద్దు -జిల్లా కలెక్టర్




**కాకినాడ.పెన్.పవర్ అక్టోబర్ 17 :** ప్రజల్లో పది రూపాయలు నాణెం చెల్లుబాటు పై ఉన్న అపోహలు తొలగించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ) ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ నేతృత్వంలో గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సమక్షంలో పది రూపాయలు నాణెం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పది రూపాయలు నాణెం సంబంధించి ఏ విధమైన అపోహలు నమ్మవద్దని,పలు రకాలతో ముద్రితమైన అన్ని పది రూపాయలు నాణెం విధిగా చెల్లుతాయని కలెక్టర్ తెలియజేశారు.10రూ నాణెం తిరస్కరించిన వారు శిక్షార్హులని యూనియన్ బ్యాంక్ వారు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ కలెక్టరేట్ బ్రాంచ్ మేనేజర్ అత్తిలి వెంకట సురేష్ కుమార్, యూనియన్ కరెన్సీ చెస్ట్ మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారం కొరకు"ప్రజా దర్బార్ "

● సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 17 :**ప్రజల వద్దకే వెళ్లి ప్రజల సమస్యల సత్వర పరిష్కార దిశగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. గురువారం స్థానిక తుమ్మలావ, సాయిబాబా గుడి, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో స్థానిక 35 నుంచి 40 వార్డు ప్రజలు అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కార దిశగా స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాలు సజావుగా వారికి చేరుతున్నది.. లేనిది తెలుసుకోవడం తమకు ఒక చక్కటి అవకాశం ఈ వేదికని ఆయనన్నారు. సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోని వారు ఎవరైనా నేరుగా తమకు సమస్యలను దరఖాస్తు ద్వారా అర్జీ చేసుకోవచ్చున్నారు. ఎవరికైనా వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ పింఛన్లు అందని వారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఎన్నికలలో తాము వాగ్దానం చేసిన విధంగా 45 సంవత్సరాలు పైబడిన బీసీ ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు చెందిన వారు పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వ దిశ నిర్దేశాలను అనుసరించి వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రజా దర్బార్ వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత వార్డులకు పంపి సమగ్ర విచారణ చేసి పథకాలు అందే విధంగా తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ గృహాలు, ఇండస్థలాలకు అర్హత కలిగిన ఎవరైనా లబ్ధిదారులు ఇంకా ఉంటే సత్వరమే అట్టివారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా శాసనసభ్యులు సూచించారు. ప్రజా దర్బార్ వేదికలో వచ్చిన దరఖాస్తులను మున్సిపల్ కార్పొరేషన్ మరియు సచివాలయ అధికారులకు పంపి అర్హులను గుర్తించి వారికి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. "ప్రజా దర్బార్" ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో స్థానిక నాయకులు బి రాధాకృష్ణ, మాజీ కార్పొరేటర్ కే వాణి, 37వ వార్డు ఇన్చార్జి టీ బాబి, 38వ వార్డు ఇంచార్జి బి రాణి, 39వ వార్డు ఇన్చార్జి వై ప్రదీప్, 40వ వార్డు ఇంచార్జ్ ఎస్ వెంకటేష్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీంకు ఘన నివాళు లర్పించిన ఆదివాసి నాయకులు.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్17:** కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం లో కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా ముందుగా నివాళులర్పించామన్నారు.కొమరం భీం ఆనాడు జల్ జంగిల్ జమీన్ నినాదంతో అమాయక ఆదివాసీలను చైతన్య పరిచి ఆదివాసీల స్వయంపాలనే లక్ష్యంగా పోరాటం సాగించారన్నారు.నేటితరం యువతీ యువకులు కొమరం భీం స్ఫూర్తితో ఆదివాసీల స్వయం పాలన రాష్ట్రం సాధించినప్పుడే కొమరం భీం కు నిజమైన నివాళు లు అర్పించినట్టున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ళ బొజ్జి రెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణ రెడ్డి,గిరిజన వర్ధిక సంస్థ ప్రెసిడెంట్ కుంజం చిన్నా రావు,బీజేపీ దేవి పట్నం మండల మాజీ అధ్యక్షుడు కుంజం ముత్యాల రావు దొర,సుంకం సూరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 17:**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరం పరిష్కారించాలని
జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం రాజమహేంద్రవరం వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి. జయకర్ మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్.జి.టి., పండిట్, పియిటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, అప్గ్రేడ్ మరియు ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హులైన వారికి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల్లో అర్హులైన వారికి అర్బన్ ఎంఇఓలుగా నియమించాలని, మున్సిపల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలని, మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించేలా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.
జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సి.ఇ.ఆర్.టి డిప్యూటేషన్ ప్రాతిపదికన అధ్యాపక పోస్టుల భర్తీ కోసం పాఠశాల విద్యాశాఖ విడుదలచేసిన నోటిఫికేషన్లో అర్హత కలిగిన మున్సిపల్ ఉపాధ్యాయులను అనుమతించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 24 న విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు కు మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూపస్ రావు , జిల్లా కార్యదర్శి ఎన్. రవిబాబు, ఈ. శ్రీమణి, రమేష్ బాబు, నగర అధ్యక్షులు జే.వి. అప్పారావు, ప్రధాన కార్యదర్శి జె.వి.వి సుబ్బారావు, నరేష్ జెడి సుహాసిని ,తేజ విజయ్ కుమార్, ప్రసనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ అలంకారికత నేటి రచయితలకు స్ఫూర్తిదాయకం



● ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా వాల్మీకి జయంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 17 :**వాల్మీకి రామాయణములోని అలంకారికత నేటి రచయితలకు స్ఫూర్తిదాయకామని కళాశాలాధిపతి డా .ఆర్. కె రామచంద్ర రావు పేర్కొన్నారు. తెలుగు విభాగ ఆధ్వర్యంలో గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ సెమినార్ హాల్ నందు సంస్కృత శ్లోక కర్తయని ,ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా, కళాశాలాధిపతి, తెలుగు, సంస్కృత శాఖల అధ్యాపకులు కళాశాల యన్.యస్.యస్ నిర్వాహకులు దీప ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభం చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్ప సమర్పణ చేశారు. ఈ సందర్భంగా కళాశాలాధిపతి డా .ఆర్. కె రామచంద్ర రావు మాట్లాడుతూ మనం పుట్టిన జాతి, మనము జీవించే పరిసరాలు అనుకూలంగా లేకున్న, ప్రభావవంతంగా లేకున్నా వాల్మీకి స్ఫూర్తితో నేటికీ నిలిచిన మహర్షి వలే ఆదర్శ ప్రాయంగా నిలవాలన్నారు. తెలుగు విభాగాధిపతి డా.పి ఎ.సత్య నారాయణ మాట్లాడుతూ వృక్ష, రాజకీయ , నైతిక , తత్వ , వైజ్ఞానిక, పౌర, రసాయన శాస్త్రముల విషయాలను వాల్మీకి రామాయణంలో లిప్తము చేశాడని, వాటి మీద నేటికీ పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. డా.బి.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఆధునిక యుగంలో తెలుగులో వందల రకాల కోణములలో వాల్మీకి రామాయణము అనువాదం జరిగిందన్నారు. ఆంగ్ల అధ్యాపకులు డా.జి.భవానీ మాట్లాడుతూ రామాయణాన్ని భిన్న కోణాల్లో అధ్యయనము చేయవచ్చని , ఆవిధంగా అధ్యయనం చేసి మన జీవితాలను అభివృద్ధి చేసుకోవాలని తెలియచేశారు. తెలుగు అధ్యాపకులు అలికాని సత్య శివ కుమార్ మాట్లాడుతూ కులవ్యవస్థను చీల్చి చెండాడటానికి ,కులం కన్న గుణం గొప్పదని చెప్పడానికి వాల్మీకి నిలువెత్తు నిదర్శనమని , నేడు సినీ ప్రభావంతో కొన్ని వేల కథలు సమాజంలో వ్యాప్తం అయిన, నేటికీ మారుమూల సమాజముల వరకు ప్రతి గుండెకు తెలిసిన , ఎవరు మరవని కథ రామాయణమని
మానవతా వాదానికి ,సమ సమాజ నిర్మాణానికి ఉపయుక్తంగా శ్రీ రామాయణమును వాల్మీకి రచించి ,సమాజ శ్రేయస్సుకు పెద్దపీట వేసిన దార్శనికుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.సముద్రాల ప్రిస్కిల్లా, డా.జి శ్రీనివాసరావు, సౌందర్యవతి, దాసరి .రాజు, డాక్టర్. కె .ప్రేమ కుమారి, యం.యస్. ప్రసాద్ , జగజ్జీవన రావు, సంస్కృత అధ్యాపకులు ఆర్.వి.వి. వందన , కందుల దినేష్ డా.జి.భవానీ, సుభాషిణి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,అక్టోబర్ 17** బీఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చి రి బాలరాజు తెలిపారు. గురువారం మండలంలోని రామన్నపాలెం ,చంద్రమ్మ కాలనీ, తాటి ఆకుల గూడెం గ్రామాలలో సిసి రోడ్లను శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని గ్రామాలు అభివృద్ధి ఎంతో ముఖ్యమని అన్నారు. నియోజకవర్గం లోని 20 కోట్ల రూపాయలు సిసి రోడ్లకు నిర్మాణానికి మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాద్ ,ఎంపీపీ కోర్స పోచమ్మ, జనసేన, టిడిపి, బిజెపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకువల్లి సాయి ,కొండపల్లి ప్రసాదు, ఎంపీడీవో కే వెంకటలక్ష్మి ,జీలుగుమిల్లి తాటి ఆకులగూడెం సర్పంచులు సిరి జగదాంబ, వనమా రాంబాబు, పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు పదం వెంకటకృష్ణ, రాయి సుబ్బారావు, మొడియం వెంకటకృష్ణ ,చి రి శ్రీను, కోల మధు, రామన్నపాలెం గ్రామపెద్ద బొంతు వెంకటేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవిమాత రథోత్సవం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 17:**వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం రథోత్సవం వైభవంగా జరిగింది. ఐదు రాష్ట్రాలకు చెందిన 250 మంది కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించారు. తొలుత 108 వెండి కలశాలతో 108 మంది మహిళలు వారి ముందు కళాకారులు విభిన్న వాయిద్యాల నడుమ ఈ యాత్ర సాగింది. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పురవీధుల్లో తిరుగాడుతున్న ఏకైక వెండి రథం ఇక్కడే ఉండడం ప్రజలందరూ సుభిక్షంగా ఉండేందుకు కమిటీ చేస్తున్న సౌకర్యాలకు ధన్యవాదాలు తెలిపారు. వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన స్థితిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 17:**నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం లోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామాలను అభివృద్ధిలో వెనుకబడిపోయేలా జగన్ ప్రభుత్వం చేసిందని విమర్శించారు. పంచాయతీలో నిధులు దారి మళ్ళి పోవడంతో ప్రజా ప్రతినిధులు ఏమీ చేయలేని స్థితిలో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారన్నారు. పల్లెటూర్లకు కనీస అవసరాలు కల్పించడానికి మూడు సంవత్సరాల ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రానున్న మూడేళ్లలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు తదితర అవసరాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు చేరుతుండడంతో వాటి అభివృద్ధికి మార్గం సుఖం అయిందన్నారు. ఐదేళ్ల కాలంలో గోతులు కూడా పూడ్చలేని నాయకులు మళ్ళీ జెండాలతో సిగ్గు లేకుండా సిద్ధమవుతున్నార ని వారికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పిన వారి ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వైద్యానికి సైతం పెద్దపీట వేస్తున్నామని అనారోగ్యంతో ఎవరూ బాధపడకుండా ప్రతి ఒక్కరు వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం సర్పంచ్ ముప్పిడి సూర్యకుమారి, అడపా ప్రసాద్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కాట్రేనికోన మండలంలో పల్లె పండుగ

పలు గ్రామాల్లో సిసి రోడ్ల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు





**కాట్రేనికోన, పెన్ పవర్, అక్టోబర్ 17:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం కాట్రేనికోన మండలంలో కన్నుల పండుగగా జరిగింది.. ఈ కార్యక్రమంలో చెయ్యేరు,పెనుమల్లె, ఉప్పూడి,కుండలేశ్వరం ,కాట్రేనికోన,నడవపల్లి ,గెద్దనపల్లి,కొప్పిగుంట ,దొంతికుర్రు, పల్లంకుర్రు గ్రామాలలో కాట్రేనికోన మండలం నందు 11 గ్రామములలో 48 ప్రాంతాలలో 2 కోట్ల 82 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు).. శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమం చేశారు. అనంతరం ఆయన
ఈ సందర్భంగామాట్లాడుతూ..
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి కొరకు పల్లె పండుగ కార్యక్రమం ప్రవేశపెట్టారని .ముమ్మిడివరం నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి పదమూడున్నర కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు..గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ, గ్రామాలలో మౌలిక వసతుల కల్పన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని, గత ప్రభుత్వం పల్లెలు అంధకారంలో మునిగిపోయాయని, విస్మరించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పార్కు నిర్మాణానికి చర్యలు చేపట్టండి.

మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి



**మండపేట.పెన్ పవర్.అక్టోబర్ 17:**మండపేట పట్టణం 20వ వార్డు గొల్ల పుంత వైస్సార్ కాలనిలో పార్కు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధికారులను ఆదేశించారు.గురువారం మున్సిపల్ కమిషనర్ టి.రంగారావు తో కలిసి వార్డులో పర్యటించి పార్కు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డ్ జనాభా ను దృష్టిలో ఉంచుకుని అందరికి ఉపయోగపడేలా పార్కు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి ఎ.శ్రీధర్,డి.ఈ.ఈ కె. శ్రీనివాసు,సచివాలయ సిబ్బంది కిషోర్,స్వామి, షేక్%ు%షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా,వైసీపీ కార్యకర్తలు పేరూరి మాధవి,కాకాడ నూకరాజు,కొమ్మోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:** స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం నియోజవర్గంలోని పలు గ్రామాల్లో నిర్మించే రోడ్ల పనులను ప్రారంభిస్తారు. ఆరుళ్ళ, ఉప్పరగూడెం గ్రామాల్లోని సిసి రోడ్లకు, చినతాడేపల్లి గ్రామంలో మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.
అనంతరం పడమర విప్పర్రు గ్రామం నిర్మించే సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

# ఏజెన్సీలో విద్య దూరం

- ఐటీడీఏ ఉన్న ప్రయోజనం శూన్యం
- ఉపాధ్యాయులను నియమించకపోతే విద్యార్థులకు విద్య దూరం



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 17.** ప్రజలందరికీ సమానంగా నాణ్యమైన విద్య ప్రభుత్వం అందించాలి. విద్యను ప్రైవేటీకరణ చేయడంతో మధ్యతరగతి,బడుగు బలహీన వర్గాల ప్రజలకు చదువు అందని ద్రాక్షగా మారింది. పేరుకు మాత్రం ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొస్తున్నామని పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య చేరువ చేయాలని సంకల్పంతో వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం. ఏజెన్సీ ప్రాంతమైన కూనవరం మండలంలో 65 పాఠశాలలు ఉండగా 71 మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించవలసి ఉంది. 40 మంది మాత్రమే విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. 31 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించకపోవడంతో విద్యార్థులకు విద్య దూరమవుతుంది. 14 పాఠశాలలకు ఉపాధ్యాయులే లేరు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాల నుండి ఒకరిని ఉపాధ్యాయులు లేని స్కూలుకు డిప్టేషన్ పై నియమిస్తున్నారు. అయినా మూడు స్కూళ్లకు టీచర్స్ లేక పోవడంతో సి ఆర్ పి వారిని నియమించి విధులకు పంపిస్తున్నామని ఎంఈఓ లక్ష్మయ్య తెలిపారు. కూనవరం,మర్రిగూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 18 మందికి 16 మంది మాత్రమే విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేకంగా ఐటిడిఏ ఉన్నా ప్రయోజనం లేదు. విద్యా వ్యవస్థ నిర్వీర్యం కావడం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

# కొమ్ముగూడెంలో గొంతాలమ్మ పండుగ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:** మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో గురువారం గొంతాలమ్మ పండుగ సర్పంచ్ తాడేపల్లి బేబీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గొంతాలమ్మ,కుంతీదేవి అమ్మవార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ గొంతాలమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ధనధాన్యాలతో, విద్యాభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు, కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రజలు అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ సహకారంతో పాటు అమ్మవారి దయ ఉండాలన్నారు. టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వలవల బాబ్జి, తెలుగుదేశం నాయకులు తాడేపల్లి శ్రీను, వట్టికూటి అబ్బు, అబ్బిన గోపాలకృష్ణ , సుర్పాని వెంకట్రావు, ఆలపాటి నాగేశ్వరరావు, గారపాటి శ్రీను, గ్రామస్తులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాయపడిన హేమంత్ కు 25వేలు ఆర్థిక సహాయం అందించిన .

- శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్స్ .



**అయినవిల్లి,/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17:**
పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం విలస గ్రామం ప్రకాష్ వారిపాలెం లో బొక్కా వెంకటేశ్వరరావు అబ్బాయి బొక్క హేమంత్ కు దీపావళికి సంబంధించిన బాంబు చేతిలో పేలడం వలన బొటనవేలు తీసివేయడం జరిగింది మిగిలిన వేళ్ళు డ్యామేజ్ అయినది అరిచెయ్యి సర్జరీ చేయడం జరిగింది. విలస గ్రామ పెద్దలు చెల్లుబోయిన శ్రీనివాసరావు దృష్టి తీసుకురాగా ముమ్మిడివరం శెట్టిబలిజ సంఘ సోదరులుకి చెప్పగా వెంటనే స్పందించి ముమ్మిడివరం శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ క్రియేట్ చేసి సోదరులందరూ 25000/- వేల రూపాయలు నగదును సమకూర్చినారు. విలస గ్రామం బొక్కా హేమంత్ 25000/- వేల రూపాయలు ముమ్మిడివరం శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ తరుపున సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాసరావు గోవ్వాల రాజేష్ సంసాని బుల్లి నాని దొమ్మేటి రాము ముమ్మిడివరం శెట్టిబలిజ సంఘం తరపు నుండి ముమ్మిడివరం కౌన్సిలర్స్ రెడ్డి శ్రీమన్నారాయణ వాసంశెట్టి ఫణి కడలి నాగు కట్ట సత్తిబాబు గంజా శ్రీను కాండ్రేగుల త్రిమూర్తులు ఎంపీటీసీ సభ్యులు మట్టపర్తి సురేష్ బొంతు శ్రీనివాసరావు పెద్దలు బొక్కా కృష్ణ , కాకి మాణిక్యం, విత్తనాల శేఖర్ పాల్గొన్నారు

# ఘనంగా జిల్లా స్థాయి విద్య వైభవ్ ఒలింపియాడ్ పోటీలు. ఎం కమల కుమారి.





**అమలాపురం పెన్ పవర్ ,స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 17:**
ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎం శ్రీ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఘనంగా జిల్లాస్థాయి విద్య వైభవ్ ఒలింపి యాడ్ పోటీలు నిర్వ హించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఎం కమల కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండి యా పీఎం శ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు లకు జిల్లాస్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో విద్యా వైభవ్ ఒలింపియాడ్ పోటీలను నిర్వహించామ న్నారు జిల్లాలో ఉన్న 26 పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని. పోటీల్లో భాగంగా విద్యా వైభవ్ ఒలింపియాడ్, మంథన్ మండల్, డిజిటల్ క్వెస్ట్, డిస్కవరీ లెర్నింగ్ అండ్ లోకల్ సైట్స్ అంశాలలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు పోటీల అనంతరం విజేతలకు బహుమతులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమలకుమారి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ.మధుసూదన్ రావు, అమలాపురం ఉప విద్యాశాఖ అధికారి జి. సూర్యప్రకాష్ రావు, సమగ్ర శిక్ష ఏఎంఓ పి.రాంబాబు, సీఎమ్ఓ బివివి సుబ్రహ్మణ్యం, జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం చేతు ల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వి.విజయ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమలకుమారి, సమగ్ర శిక్ష ఏపీసీ ఏ.మధుసూ దన రావులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మ కతను వెలికి తీసి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించేం దుకు ఈ పోటీలు ఉపకరిస్తా యన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచిం చారు. ప్రోగ్రాం నోడల్ అధికారి పి రాంబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వ హించిన పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయి పోటీలను నాలుగు కేటగిరీల్లో నిర్వ హించామన్నారు. పీఎం శ్రీ 25 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను నిర్వహించామన్నారు
పీఎంశ్రీ పాఠశాలల 25 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల విద్యార్థులను ప్రోగ్రాం నోడల్ అధికారి పి.రాంబాబు ప్రకటించారు. విద్యా వైభవ్ క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో జెడ్పిహెచ్ఎస్ పి గన్నవరం విద్యార్థి బి సింధు, ఎల్.అజేయుడు, ద్వితీయ స్థానంలో మండపేట శ్రీ గౌతమి మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ఎస్.దీక్షిత, ఎస్.గీతాశ్రీ, తృతీయ స్థానంలో జెడ్ పి హెచ్ ఎస్ హసన్ బాధ విద్యార్థులు సిహెచ్ ఎన్వి మహేశ్వరి, సిహెచ్.తనుశ్రీ నిలిచారు. మంథన్ మండల్ డిబేట్లో కే.గంగవరం మండలం దంగేరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి డిఎం ఎల్ ఎస్ ఎస్ విద్య, అయినవిల్లి మండలం సిరిపల్లి జడ్పీ హెచ్ఎస్ విద్యార్థిని ఎం. సాయి ఆశ్రిత, రామచంద్ర పురం మండలం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే.హర్షిణి దుర్గ, డిస్కవర్ అండ్ లోకల్ సైట్స్ ఫోటో ఎగ్జిబిషన్లో రాజోలు మండలం కడలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వి. శ్రీ లక్ష్మీ జ్యోతి, అమలాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ఎం.దత్త గోవింద్, మలికిపురం మండలం బట్టేలంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహె చ్.వైష్ణవిలు వరుసగా ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచారని అదే విధంగా డిజిటల్ క్వెస్ట్ పోటీల్లో ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.శేష పద్మవైష్ణవి, ఐ.పోల వరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్ కె ఎస్ ఎస్ మీనన్, మండపేట ఎస్ జీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ని వై.ప్రణీతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచార న్నారు విజేతలకు త్వరలోనే రాష్ట్రస్థాయి పోటీలకు పంపి స్తామన్నారు. అనంతరం నాలుగు కేటగిరీలలో విజేత లకు బహుమ తులను అందజేశారు. ఈ పోటీలకు సమన్వయ కర్తగా ఎంజీ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు బి.కామేశ్వర రావు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుల సంఘం అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మకాయల గణేశ్వర రావు విత్తనాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి, పల్లయ్య శర్మ, పివిఎస్బి ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు..

# రాగోలపల్లి పాఠశాలలో వాల్మీకి జయంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 17:** రాగోలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వాల్మీకి గురించి విద్యార్థులకు వివరిస్తూ వాల్మీకి సంస్కృత భాషలో పేరెన్నికగన్న కవి అని తెలిపారు. ఈయనే రామాయణాన్ని రాసారని, ఈయన సంస్కృత భాషకు ఆదికవి అని చెప్పారు. శ్లోకమనే ప్రక్రియను వాల్మీకి కనుగొన్నారని అన్నారు. రాముడి జీవిత చరిత్రను రామాయణముగా మహాకావ్యాన్ని రాసి ఆది కవి అయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్కూల్ డాక్టర్ జె.రాణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం లో పిచ్చి కుక్కలు స్వైర విహారం

- 15 మందికి పైగా గాయాలు
- స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

**అమలాపురం రూరల్, పెన్ పవర్, అక్టోబర్,17:** అమలాపురంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసి 15 మందిని పైగా గాయపర్చింది. స్థానిక బస్టాండ్ సమీపంలో ఒక పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది ఒక మహిళ ను కరవగా తీవ్ర గాయాలయ్యాయి. అలాగే పట్టణంలో ని దుడ్డు వారి అగ్రహారం, విత్తనాల వారి కాల్వ ప్రాంతాలతో పాటు ఈ కుక్క స్వైర విహారం చేసి కనిపించిన వారిని కనిపించినట్టుగా దొరికన చోట కరిచింది.
దీంతో స్థానిక ఏరియా ఆసుపత్రిలో వీరంతా చికిత్స



పొందుతున్నారు. పిచ్చికుక్క దాడితో ప్రజలు బెంబేలెత్తి హడలిపోతున్నారు.

# మానవాళికి ఆదర్శం వాల్మీకి జీవితం



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శమని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం వేటగాడుగా ఉన్న వాల్మీకి దొంగగా మారి దారి దోపిడీలు చేశారని, ఆ తర్వాత నారద మహాముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారన్నారు. ఆ తర్వాత రామాయణ కావ్యాన్ని రచించారని చెప్పారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది వాల్మీకి మహర్షి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు**

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** వాల్మీకి జీవితాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి చైర్ పర్సన్ తులసీ మంగతాయారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీమద్రామాయణ మహా కావ్య సృష్టికర్త మహర్షి వాల్మీకి అని, ఒక సామాన్య వ్యక్తిగా పుట్టిన బోయవాడు అడవిలో పెరిగి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షిగా మారారని అన్నారు. సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి రామాయణ మహాకావ్యం బాటలు వేస్తుందని, ఇంతటి మహోన్నత గ్రంథాన్ని అందించిన వాల్మీకి మహర్షిని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, త్సలికి సత్య భాస్కరరావు, కోఆప్టెడ్ సభ్యుడు వాసంశెట్టి గంగ, మున్సిపల్ కమీషనర్ కె.వి. పద్మావతి, మున్సిపల్ మేనేజర్ యు. జ్యోతీరాణి, ఆర్ఓ వేదుల చంద్రశేఖరం, డిఇఇ డి.ఎస్.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.



# చేబ్రోలు లో నట్టల నివారణ కార్యక్రమం



**గొల్లప్రోలు అక్టోబర్ 17 పెన్ పవర్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో గురువారం నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభించారు. పశుసంవర్ధక కాకినాడ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి గొర్రెలు మేకలలో నట్టల నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డిఆర్ హిమజ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి వాల్మీకి: ఎంపీడీవో



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:**
మహోన్నత వ్యక్తి వాల్మీకి అని ఎంపీడీవో విశ్వనాథ్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం డి ఓ మాట్లాడుతూ ఆదర్శనీయుడు వాల్మీకి అని అభివర్ణించారు. వాల్మీకి చిత్రపటానికి ఎండిఓ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి ఎం. వెంకటేష్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆటల పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**కరప, పెన్ పవర్, అక్టోబర్ 17:** నియోజకవర్గ స్థాయిలో వివిధ అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన పోటీలలో వేళంగి మెర్లాస్ జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపడంతో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా పోటీలకు ఎంపికైనట్టు ఆపాఠశాల హెచ్ఎం జి. భారతి గురువారం తెలిపారు. కాకినాడరూరల్ నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆటలు, అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని జిల్లాస్థాయి పోటీలకు తమపాఠశాల విద్యార్థులు పాల్గొన్నట్టు ఆమె తెలిపారు. ప్రతిభచూపిన దుర్గాప్రసాద్, రాంబాబు, వీరమణికంఠస్వామి, భగవాన్ అభిరామ్, మనీషా, వీరేంద్ర, ప్రవీణ్ జోష్, వీరదుర్గ, సాయిరితిక, వరలక్ష్మి, లక్ష్మీదీప్తి, సాయిసుధ ఈనెల 24 నుంచి ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. ఎంపికైన క్రీడాకారులను, తర్ఫీదునిచ్చిన పీడీ సీహెచ్ కృష్ణను స్కూల్ డెవలప్మెంట్ చైర్మన్ మెర్ల వీరయ్యచౌదరి, లయన్ డాక్టర్ బొండా వెంకన్నారావు, గ్రామసర్పంచ్ ఎస్. నీలిమ, హెచ్ఎం భారతి తదితరులు అభినందనలు తెలిపారు.

# గంగవరం ఎంపీడీవో గా రామకృష్ణ

**గంగవరం ,పెన్ పవర్, అక్టోబర్ 17:**గంగవరం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.జి .రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన శ్రీనివాసులు ప్రకాశం జిల్లా బదిలీ కాగా దేవీపట్నం మండలం పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి రామకృష్ణను ఇన్చార్జ్ ఎంపిడిఓ గా నియమించారు. దీంతో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను కార్యాలయ పరిపాలన అధికారి సిద్దేశ్వర రావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీరాజ్ విస్తరణ అధికారి నర్సింగరావు స్వాగతం పలికారు



## అదుపుతప్పిన వ్యాన్... మృతి చెందిన డ్రైవర్.



**ముమ్మిడివరం, పెన్ పవర్ అక్టోబర్ 17:**
ఐషర్ వ్యాన్ అదుపుతప్పి మురుగు కాలువలోకి దూసుకు వెళ్లిన సంఘటనలో డ్రైవర్ మృతి చెందాడు.
వివరాల్లోకి వెళితే:-
ముమ్మిడివరం మండలం అనాతవరం వడ్డీ వారి పేటకు చెందిన వీర శ్రీనివాసరావు వయసు (39) గురువారం కొబ్బరికాయ లోడును దింపి తిరిగి వస్తుండగా అనాత వరం భీమనపల్లి రోడ్ లో దంగేటి వారి పాలెం సమీపంలోకి రాగానే వ్యాను అదుపుతప్పి మురుగు కాలువ లోకి దూసుకుపోయింది. దీంతో శ్రీనివాసరావు వ్యాన్లో ఇరుక్కుపోయి మృతి చెందాడు. (మృతుడు)శ్రీనివాసరావుకు భార్య పద్మావతి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు సమాచారం తెలుసుకున్న ముమ్మిడివరం ఎస్సై డి జ్వాలా సాగర్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి విషయాలు పోలీసు వారి దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## పల్లేలు దేశ ప్రగతి కి సోపానాలు

- పిఠాపురం ఇన్చార్జి మర్రేడ్డి శ్రీనివాస్





**గొల్లప్రోలు అక్టోబర్ 17 పెన్ పవర్ :** పల్లేలు దేశ ప్రగతికి సోపానాలని పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి మర్రేడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మొగలి అప్పారావు, ఎన్డీయే కూటమి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ ముందుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లేలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు తో మండలం లోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి చిన్న జగ్గంపేట గ్రామం లో రోడ్లకు అధిక నిధులు కేటాయించినట్లు తెలిపారు.దీంతో గ్రామస్తులు పవన్ కళ్యాణ్ కు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మహిళా కోఆర్డినేటర్ చల్లా లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ఓదూరి నాగేశ్వరరావు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు మడికి ప్రసాద్ పొర్లి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల వెతుకులాటలో మద్యం ప్రియులు

**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్17:**తాళ్లపూడి మండలానికి నాలుగు మద్యం షాపులు కేటాయించబడ్డాయి. ఈ కేటాయింపులో తాళ్లపూడిలో రెండు, పెద్దేవంలో ఒకటి, అన్నదేవరపేటలో ఒకటిగా చెప్పబడుతున్నాయి. అయితే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు మద్యం షాపులు నిర్వహించడానికి అద్దెకు షాపులు తీసుకోవడానికి వేటలో పడ్డారు. కొందరు పూర్తిగా పర్మినెంట్ గా షాపులను తీసుకోవడం జరగలేదు. ప్రస్తుతం తాత్కాలికంగా ఏదోఒక షాపులో మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో మద్యపాన ప్రియులు మద్యం షాపులు ఎక్కడ ఎక్కడ అని వెతుకులాటలో పడ్డారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పల్లె పండుగ దోహదం

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17:** గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండల పరిధిలోని కాండ్రకోట, గోరింట, వడ్లమూరు గ్రామాల్లో గురువారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి. శ్రీలలిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చినరాజప్ప, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), డ్వామా అడపా వెంకటలక్ష్మిలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, టీడీపీ మండలాధ్యక్షుడు కె. వెంకట శ్రీనివాసరావు (కోటి), గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.





**ముమ్మిడివరం, పెన్ పవర్ అక్టోబర్ 17:**స్థానిక మండలం సిహెచ్ గున్నేపల్లి శ్రీ సీతా సమేత కళ్యాణ రామస్వామి ఆలయ ప్రాంగణంలో సమరసత సేవా ఫౌండేషన్ మరియు రాష్ట్రీయ హిందూసేన ఆధ్వర్యం లో వాల్మీకి పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించడం జరిగినది ముందుగా సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలచే వాల్మీకి జయంతి నిర్వహించి వాల్మీకి యొక్క చరిత్ర తెలియజేయడం జరిగింది
ఈ పౌర్ణమి చాలా విశేషమైన పౌర్ణమి కనుక సత్యనారాయణ స్వామి వ్రతములు ఆచరించిన విశేష ఫలితములు కలుగుతాయని స్వామి వారి యొక్క పరిపూర్ణ అనుగ్రహం ఉంటుందని భక్తులు విశ్వాసముతో ఈరోజు భక్తిశ్రద్ధలతో స్వామివారి వ్రతాన్ని ఆచరించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ ముమ్మిడివరం ఖండ కన్వీనర్ గొలకోటి సాయిబాబు ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు గొల కోటి వెంకట్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు

## హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్జ్ రహంతుల్లా.





**ముమ్మిడివరం/అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 17:**స్థానిక మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ రహంతుల్లా ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్, బీసీ బాయ్స్ కాలేజ్ హాస్టల్,ఎస్సీ బాయ్స్ హాస్టల్, బీసీ గర్ల్స్ గవర్నమెంట్ కాలేజ్ హాస్టల్ గురువారం నాడు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జడ్జ్ హాస్టల్ సిబ్బందిని ఎంతమంది పిల్లలు ఉన్నారు అటెండెన్స్ రిజిస్టర్ చూచి పిల్లలు సరిపడా స్టాక్ ఉందా లేదా అని స్టాక్ రిజిస్టర్ను ఆఫీస్ రూమును, విద్యార్థులకు సరిపడే బెడ్స్ ఉన్నాయా రూమ్ లో ఫ్యాన్ ఎలా పనిచేస్తున్నాయని మరియు లైట్లు ఎలా పనిచేస్తున్నాయని తనిఖీ చేశారు. ఆర్వో వాటర్ లేక మున్సిపల్ టాప్ వాటర్ వాడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను మరియు వంటలు వండే సామాగ్రిని పరీక్షించారు. వండిన పదార్థాలను తిని రుచి చూశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందిస్తున్నారా లేదని విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు బాత్రూమ్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహాల సిబ్బందికి సూచించారు ప్రతినెల హెల్త్ సెకప్పులు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. హాస్టల్ అంతనూ తిరిగి పరిశీలించారు రోడ్లను మరియు డ్రైనేజ్ వాటర్ వెళ్లే విధానం కూడా పరిశీలించారు. కరెంటు పోతే ఇన్వర్టర్ సదుపాయం ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తుకు చేరుకోవాలని సూచించారు.



## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి



- ఎమ్మెల్యే శిరీష దేవి

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 17:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అదే విధంగా కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచించారు. గురువారం మండలం లో ని లక్కొండ గ్రామ సచివాలయాన్ని అమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె
సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు కొత్తగా వచ్చే పింఛన్ అప్లికేషన్ తీసుకొని వచ్చే జనవరి నాటికి కొత్తవారికి పింఛన్లు అందించే విధంగా సిద్ధంగా ఉండాలని సచివాలయ సిబ్బందికి సూచించారు సచివాలయ భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఉన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయ భాస్కర్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కుంజం సిద్దు, ఉపాధ్యక్షులు గవరాజు సచివాలయ సిబ్బంది పాల్గొనగా ఎస్సై డి .భూషణం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు.

## భక్తిశ్రద్ధలతో చండీహోమం



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకుని గురువారం చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల పవిత్ర మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటని, లోక కళ్యాణార్థం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్ సృష్టికి, స్థితికి, లయకు మూలకారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని, ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించడమే చండీ హోమమని పండితులు ఈ సందర్భంగా హోమం విశిష్టత గురించి వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి




**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** పట్టణ పరిధిలోని స్థానిక మరిడమ్మ దేవస్థానంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని, పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుందని, ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుందని పండితులు పేర్కొన్నారు.

## రేపు కెనరా బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం




**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ బ్యాంక్ శాఖను పెద్దాపురం పట్టణంలో ఏర్పాటు చేస్తున్నట్లు కెనరా బ్యాంక్ పెద్దాపురం బ్రాంచ్ మేనేజర్ అమిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఈనెల 19వ తేదీన స్థానిక మరిడమ్మ ఆలయం సమీపంలో గల వర్జుల వారి వీధిలో తమ బ్యాంకు నూతన శాఖను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కెనరా బ్యాంకు ఉన్నతాధికారులు సి.జె. విజయలక్ష్మి, ఆర్. గణేష్ లు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీమద్రామాయణాన్ని సమాజానికి అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి




**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** భారత ఇతిహాసాలకు సంబంధించి ఆదికావ్యంగా చెప్పుకునే శ్రీమద్రామాయణ మహా కావ్యాన్ని సమాజానికి అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అన్నారు. ఆదికవి వాల్మీకి జయంతిని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఆర్డీవో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాల్మీకి చిరకాలం తపస్సు ఫలితంగా స్వయం మహర్షి అయ్యారణి, రామాయణం వంటి మహాకావ్యాన్ని ఈ సమాజానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా ఋషిగా మారి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమని వాల్మీకి మహర్షి జీవన విధానాన్ని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి. మాధవరావు, డిటి ఎం.వి. భానుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బర్రిమామిడిలో వాల్మీకి జయంతి వేడుకలు



**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 17:** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మండలంలోని బర్రిమామిడిలో మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ,జడ్పీటిసి బేబీ రత్నం ముఖ్య అతిథులుగా హాజరై వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షి గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల కమిటీ అధ్యక్షుడు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## లొల్ల మెర్లపాలెం రైతులకు మంచి రోజులు

- 3 కోట్లరూపాయి తో సై ఫాన్ల పునర్నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండాం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 17:** ప్రతి ఏటా అధిక వర్షాల తో ముంపుకు గురవుతున్న రైతులను ఆదుకోవడం కోసం తగు చర్యలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఆత్రేయపురం మండలం మెర్లపాలెం,లొల్ల గ్రామాల ముంపు నీరు దిగడానికి ఆస్కారం లేకపోవడంతో వర్షాకాలంలో పంటలు ముంపుకు గురై రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక చొరవతో రైతు ల సమస్యను పరిష్కరించేందుకు ముందడుగు వేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో,నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
సహకారంతో నిధులు మంజూరు అయినట్టు సత్యానందరావు వెల్లడించారు. వర్షపు ముంపు నీరు వెళ్లేందుకు ఉన్న సైపాన్లను పునర్నించేందుకు 2 కోట్ల 92 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే రెండు గ్రామాల రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు



**గంగవరం ,పెన్ పవర్, అక్టోబర్ 17:**
గంగవరం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కుంజం సిద్దు ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గౌర్రాజు, రమేష్, అంజి, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లూథరన్ చర్చ్ 20 వార్షికోత్సవం



**పెనుమంట్ర,పెన్ పవర్,అక్టోబర్–17:**
పెనుమంట మండలం భట్లమగుటూరులో ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్ 20 వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. దేశ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు గ్రామ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పారిస్ పాస్టర్ కొసన్నం డేవిడ్ రాజ్, సంఘ సిఆర్ బాలు ప్రదీప్, పిసిసి గండి నవీన్,ట్రెజరర్ కటికతల చిరంజీవి, జాయిన్ ట్రెజరర్ జలజాల నాగరాజు,సంఘ పెద్దలు పొలామూరి రమేష్,పొలామూరి కిరణ్, నేలపాటి రాజు, సంఘుస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెనుగొండ బస్టాండ్ లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి



**పెనుమంట్ర,పెన్ పవర్,అక్టోబర్–17:** పెనుగొండ బస్టాండులో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ . గురువారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ.టి సూర్యనారాయణ మూర్తి, ఏ. గోపాలరావు లతో పెనుగొండ శాఖ సిపిఎం కార్యదర్శి నాగిశెట్టి గంగారావు మాట్లాడుతూ మహిళా ప్రయాణికులు, విద్యార్థినిలు, మరుగు సదుపాయం లేక ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. ఉన్న టాయిలెట్స్ పూర్తిగా శిధిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉన్నందున నూతన సులభ కాంప్లెక్స్ నిర్మించే వరకు తాత్కాలిక ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, మాదాసు నాగేశ్వరరావు, శీలం ఏసు, రాజమహేంద్రవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నివాస గృహాలకు దూరంగా మద్యం దుకాణం ఏర్పాటు చేసుకోవాలి

- మద్యం దుకాణం తొలగింపుపై ధర్నా

**పెనుమంట్ర, పెన్ పవర్,అక్టోబర్ 17 :** మండల కేంద్రం పెనుగొండ సీతారాంపేటలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కానీ గురువారం దుకాణం ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి. అనిత కుమారితో సిపిఎం నాయకుడు షేక్ పాదుషా మాట్లాడుతూ నివాస ప్రాంతాలకు దూరంగా మద్యం షాపులను ఏర్పాటు చేయాలని కోరారు. షాపు ఉన్న ప్రాంతంలో రోడ్డు పూర్తిగా వినియోగదారులతో మూసివేయడంతో మహిళల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. ఈ




కార్యక్రమంలో పిల్లి గంగ, అక్కవరపు రమావతి, మంగ, దుర్గ, లంక లక్ష్మి, నడిపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం

**పెనుమంట్ర,పెన్ పవర్, అక్టోబర్–17:** పెనుమంట్ర మండల పరిధిలో అన్ని గ్రామములకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు చెట్టు కొమ్మలు తొలగించడం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నరసాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు కుమార్ గురువారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రధానోత్సవం



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :** డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ గైడ్ చీఫ్ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అధ్యక్షతన జిల్లా స్పోర్ట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డి ఈ ఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసి విద్యార్థులలి క్రమ శిక్షణ ఉత్తమ గుణగణాలు పెంపొందించాలని సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలని అన్నారు. అనంతరం సుమారు 40 మంది స్పోర్ట్ మాస్టర్లకు 40 మంది గైడ్ టీచర్లకు సర్టిఫికెట్స్ అందజేసారు. జిల్లా సెక్రెటరీ ఎన్ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శంషాద్ బేగం, జిల్లా జాయింట్ సెక్రటరీ వి. మాచరరావు, డివిఎస్ లక్ష్మి కుమారి, అసిస్టెంట్ ట్రైనింగ్ కమిషనర్లు నీలిమ, కే .సుబ్రహ్మణ్యం, శ్రీహరి రాజు, రాజేశ్వరి, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యనభ్యసిస్తే అపార అవకాశాలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:** భారతీయ విద్యార్థులు యూఎస్ఏలో ఉన్నత విద్యను అభ్యసిస్తే ఎన్నో అపార అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఏపీ నిట్
డీన్ స్టూడెంట్స్ కెరీర్ అలుమ్ని, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ కార్తీక్ శేషాద్రి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ లోని ట్రైనింగ్ , ప్లేస్మెంట్ సెల్, అలుమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్, ఇన్విక్టా కెరీర్ కన్సల్టెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికాలోని తొమ్మిది ప్రతిష్టాత్మక విశ్వ విద్యాలయాల ప్రతినిధులతో హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ అసోసియేట్ డీన్ లు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ యూఎస్ఏలో ఉన్నత విద్యనభ్యసించాలని చాలా మంది విద్యార్థులు కలలు కంటారు, కానీ ఏ విశ్వ విద్యాలయంలో ఎటువంటి కోర్సులు అందుబాటులో ఉంటాయి, వసతులు, సౌకర్యాలు వంటి విషయాలు తెలియక ఎంతోమంది వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. యుఎస్ ఎ వెళ్లి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనుకునే విద్యార్థులకు ఈ ఫెయిర్ ఎడ్యుకేషన్ ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఇన్విక్టా కెరీర్ కన్సల్టెన్సీ డైరెక్టర్ విజయవాడ డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ యుఎస్ఏలోని పలు విశ్వ విద్యాలయాలు అధునాతన వసతులతోపాటు కొత్త కొత్త కోర్సులను అమలు చేస్తున్నాయని చెప్పారు. ఎంఎస్ కోర్సులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందన్నారు. బీటెక్ మూడు, నాలుగు సంవత్సరాల విద్యార్థుల నుంచి ఈ ఫెయిర్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించడం అభినందనీయమని వివరించారు. యూఏస్ఏలో కోర్సులు, ఫీజులు, సౌకర్యాలు, వసతులు వంటి విషయాల్లో విద్యార్థుల సందేహాలను విశ్వ విద్యాలయాల ప్రతినిధులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లినాయిస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చికాగో సలహాదారు సాక్షి మెరుగు, శాన్ జోష్ స్టేట్ యూనివర్సిటీ కాలిపూర్ణయ ఇండియా కంట్రీ కోఆర్డినేటర్ కరుణ విశ్వకరన్, యూనివర్శిటీ ఆఫ్ సౌత్ అలబామా రీజనల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, మిడిల్ టేనస్సీ స్టేట్ యూనివర్శిటీ ప్రతినిధి
కే.సౌజన్య, యూనివర్శిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ ప్రతినిధి లక్ష్మి అంబటి, యూనివర్శిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్స్టేట్ – స్పార్టన్బర్గ్ సౌత్ కరోలినా ప్రతినిధి సమీరా కుంబా, వెబ్స్టర్ యూనివర్సిటీ – వెబ్స్టర్ గ్రోవ్స్, మిస్సోరీ, సీనియర్ బిజినెస్ డెవలపర్, అనూష సృజన, తుల్సా విశ్వవిద్యాలయం తుల్సా, ఓక్లహోమా రీజనల్ మేనేజర్, ఎన్. మైత్రి, బ్రాడ్లీ యూనివర్శిటీ ప్రతినిధి మన్మీత్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ నుండి పంచారామ స్పెషల్

డిపో మేనేజర్ మనోహర్



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :** కాకినాడ ఆర్టీసీ డిపో నుండి కార్తీకమాసం సందర్భంగా పంచరామ క్షేత్రం దర్శనం స్పెషల్ బస్సులు నడుపనున్నామని డిపో మేనేజర్ మనోహర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం పంచారామ స్పెషల్ కరపత్రాలను ఆవిష్కరించారు. డిపో నుండి ఒకేరోజు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారమ, సామర్లకోట పంచారామ క్షేత్రాలు దర్శించవచ్చని అన్నారు. ఎక్స్ప్రెస్ రూ.910/–,అల్ట్రా డీలక్స్ రూ.1120/–,సూపర్ డీలక్స్ రూ.1160/– టిక్కెట్ ధరగా నిర్ణయించామని తెలిపారు. అలాగే శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం అదేవిధంగా వివిధ పుణ్యక్షేత్రాలకు భక్తులు ఆర్టీసీ నుండి బస్సులో అద్దెకి ఇవ్వనున్నట్లు ఆర్టిసి కాకినాడ డిపో మేనేజర్ మనోహర్ అన్నారు. ఇతర సమాచారం కోసం డిపో కార్యాలయం ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్ అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ ఎస్ఎమ్ శ్రీనివాసరావు పిఆర్ఓ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ గా రమణారావు

త్వరలో బాధ్యతల స్వీకరణ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ డైరెక్టర్ గా రాయపూర్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు నియమితులయ్యారు. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి గురువారం తెలిపారు. ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు గతంలో వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ గా పనిచేశారని, ఈయన త్వరలోనే ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపడతారని తెలిపారు. ఇప్పటివరకు ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ గా హైదరాబాద్ లోని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్.మూర్తి వ్యహహరించారని వివరించారు.



# మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఎమ్మెల్సీ ఐ వేంకటేశ్వర రావు.

**కాకినాడ .పెన్ పవర్ అక్టోబర్ 17 :** మున్సిపల్ యాజమాన్య ఉపాధ్యాయుల సుదీర్ఘ కాలం అపరిష్కృత సమస్యలు
పరిష్కరించాలని కోరుతూ కాకినాడ జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద కాకినాడ జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు కెవివి నగేష్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలు తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలి లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లడం జరుగుతుందని ఉద్యమానికి పిడిఎఫ్ మద్దతు ఉంటుందని తెలియజేశారు. కాకినాడ, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, తుని మున్సిపాలిటీల నుండి సుమారు 100మంది హాజరై నిరసన తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు కనీసం పిఎఫ్ ను కూడా నిర్వహించ లేకపోవడం ఈ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనం అని తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి మాట్లాడుతూ తక్షణమే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ వజ్రపు మహేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవి సాయిరాం,జిల్లా ట్రెజరర్ పి వి ఎన్ గణేష్, జిల్లా కార్యదర్శులు పెద్దిరాజు, పి గిరిధర గోపాల్ రావు, పి రాజబాబు, మున్సిపల్ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు సిహెచ్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.



# సిటీ ఎమ్మెల్యే కొండబాబుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సార్టెక్స్ రైస్ మిల్ కార్మికులు



కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :కాకినాడ పోర్ట్ ఏరియాలో రైస్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సార్టెక్స్ రైస్ మిల్ ల నిర్వహణకు అనుమతులు రద్దు చేసిన కారణంగా పనులు లేక అవస్థలు పడుతున్న కార్మికుల పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సార్టెక్స్ రైస్ మిల్లులకు అనుమతి మంజూరు చేయించిన సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబుని ఆయన స్వగృహం నందు కృతజ్ఞతాపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ కార్మికులు మాట్లాడుతూ పోర్ట్ ఏరియాలో నడుస్తున్న సార్టెక్స్ రైస్ మిల్ అనుమతులు రద్దు చేయడం వల్ల పనులు లేక ఇటువంటి ఆదాయము లేక గత మూడు నెలలుగా అనేక ఇబ్బందులకు ఎదుర్కోవడం జరిగిందని కార్మికుల సమస్యలను కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు దృష్టికి తీసుకువెళ్లగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు తమ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సివిల్ సప్లైస్ మంత్రి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సార్టెక్స్ రైస్ మిల్ నిర్వాహణకు అనుమతులు మంజూరు చేయించి తమను ఆదుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు.

## కంటి తుడుపుగా పల్లెపండుగా కార్యక్రమం

- స్టేజీ పైకి కూడా వెళ్లకుండా వెనుతిరిగి ఎమ్మెల్యే
- నిరాశతో వెనుతిరిగిన గ్రామస్థులు



**రాజానగరం, పెన్ పవర్, అక్టోబర్ 17 :**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం రాజానగరం మండలం రాధేయపాలెం ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చింది. గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు ఊరటగా ఎదురుచూసిన ప్రజలకు ఎమ్మెల్యే ప్రవర్తనతో సన్నగిల్లిపోయారు. గ్రామ గ్రామానికీ తిరిగి అభివృద్ధి పనులను, తదితర అంశాలను ప్రజలకు విన్నవించి ప్రజల నుండి వస్తున్న అభ్యర్థనలు స్వీకరించి సంబంధిత పిర్యాదు దారుల ముందే అధికారులను ప్రశ్నించి సమస్య పరిష్కారానికి కృషి చెయ్యడమే పల్లె పండుగ కార్యక్రమం ముఖ్యోద్దేశం. కాని ఇవేమీ పట్టనట్లు 9గంటలకే షెడ్యూల్ ఇచ్చి 11గంటలకు ఆదరాబాదరాగా వెళ్లి శిలాఫలకం ప్రారంభోత్సవం కార్యక్రమం చేసి అనంతరం పాత తుంగపాడు వెళ్లేందుకు సిద్ధపడటం కొసమెరుపు. ఒక వ్యక్తి టెంట్ లో మీకోసం మహిళలు చాలా సమయం నుండి వేచి ఉన్నారన్న వినతి మేరకు వెనుతిరిగి వారి వద్దకు వెళ్లి ఆయన చెప్పాలనుకున్నది చెప్పి అక్కడనుండి జారుకున్నారు. దీంతో ఎంతో సేపటి నుండి వేచి ఉన్న మహిళలు నిరసంతో వెనుతిరిగారు.

## భాగస్వాములు మధ్య వివాదం

- మహిళ ఆత్మ హత్యాయత్నం

**అమలాపురం రూరల్, పెన్ పవర్, అక్టోబర్,17:**అమలాపురం ఎస్ఎస్ నాయుడు లేఔట్ లో నివాసం ఉంటున్న ఆదిమూలపు కనకమహాలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భాగస్వాములు మధ్య వచ్చిన వివాదం ఆత్మహత్య కారణమని తెలుస్తోంది. కనకమహాలక్ష్మి, ఆమె భర్త తాటిపాకలో బట్టల దుకాణం నిర్వహించారు. అయితే భాగస్వాములు మధ్య వివాదం రావడంతో పెద్దల మధ్య ఫైనాన్షియల్ సెటిల్మెంట్ అయింది. అయితే వారు ఆ మొత్తం ఇవ్వకపోవడంతో రుణభారంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిసింది. అమలాపురం పట్టణ ఎస్ఐ కిషోర్ సంఘటన స్థలం చేరుకుని ఆమెను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.



## పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో చర్చించాలి

- మోడీ చేతిలో కీలుబొమ్మలుగా చంద్రబాబు, జగన్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు




**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17:** పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని ఆ తర్వాతే తుది రూపం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. కాకినాడ సుందరయ్య భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం ప్రగతే లక్ష్యం అంటూ ఆరు కొత్త పాలసీలను ప్రకటించారన్నారు. ఇందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాలతో పాటు 30 లక్షల కోట్లు పెట్టుబడులు రాబోయే 5 ఏళ్లలో వస్తాయంటే కడుపు నిండిపోయిందన్నారు. ఇంతవరకు మూడు పారిశ్రామిక విధానాలు అయ్యాయని ఏం ప్రగతి సాధించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కనీసం సమీక్ష చేశారా.? ఎన్ని పెట్టుబడులు వచ్చాయి.? ఎంతమందికి ఉపాధి లభించిందన్నారు. గత సీఎం జగన్ ఎన్నికలకు ముందు విశాఖలో సమావేశం పెట్టి 24 లక్షల కోట్లు వస్తాయని ప్రకటించారన్నారు. ఇప్పుడేమో చంద్రబాబు 30 లక్షల కోట్లు అంటున్నారని, 20 లక్షల ఉద్యోగాల సంగతి పక్కన పెడితే ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో డీఎస్సీ పెట్టి ఉపాధ్యాయ ఖాళీలు పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారన్నారు. 4 నెలలు గడిచినప్పటికీ నేటికీ దాని ఊసే ఎత్తడం లేదన్నారు. డీఎస్సీ ఎప్పుడు పెడతారనేది రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. అభ్యర్థులు కోచింగ్లు తీసుకుని డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ కూడా ఇప్పుడు లేరన్నారు. ప్రభుత్వం చేసిన వాగ్దానాల్లో ఉద్యోగాల విషయంలోనే గతి లేకపోతే 20 లక్షల ఉద్యోగాలని చెబుతూ భ్రమలు పెట్టి జనాలను మోసం చేయడం తప్పా ఇంకొకటి కాదన్నారు. కాకినాడలోనే 2008లో 10 వేల ఎకరాలతో సెజ్ ప్రారంభించారన్నారు. పుష్కరకాలం దాటినప్పటికీ నేటికీ పరిశ్రమలు రాలేదన్నారు. ఇప్పటివరకు అక్కడ ఎన్ని పరిశ్రమలు పెట్టారు? ఎంతమందికి ఉపాధి లభించిందనేది ప్రభుత్వం తేల్చి చెప్పాలన్నారు. అటు వ్యవసాయ ఉత్పత్తి ఇటు పారిశ్రామిక అభివృద్ధి లేదన్నారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను సృష్టిస్తామని చెప్పిన ఆలోచన అద్భుతంగా ఉన్నప్పటికీ మరి వ్యవసాయం ఉత్పత్తి సంగతి ఏంటని ప్రశ్నించారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్గా పేరు ఉన్న ఏపీని ఆకలిరాజ్యంగా మార్చదల్చుకున్నారా అని ప్రశ్నించారు. నేడు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు.
ఇటీవల కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించిందని ఈ రాష్ట్రంలో వరి పంట చాలా ప్రధానమని దానికి ఎందుకు గిట్టుబాటు ధర పెంచలేదన్నారు.
ప్రపంచంలో ఆకలి సూచికలో భారతదేశం 121వ స్థానంలో ఉందని దీనిపై మోడీ కచ్చితంగా సమాధానం చెప్పి తీరాలన్నారు. మన రాష్ట్రంలోనే పారిశ్రామికవేత్తలు లక్ష కోట్లు ఎగ్గొట్టారన్నారు. దమ్ముంటే అవన్నీ ముక్కు పిండి వసూలు చేయాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.
గతంలో జగన్మోహన్ రెడ్డి చేసిన మోడీ జపాన్ని చంద్రబాబు చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ చేతిలో కీలుబొమ్మలా మారారని విమర్శించారు. ప్రకృతి వనరులను ఆదాని వంటి కార్పోరేట్ల పరం చేసేందుకే మోడీ పనిచేస్తున్నారన్నారు.
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజల ఆమోదం లేకుండానే వందల ఎకరాలను లాక్కుని ఆదానీ చేతిలో పెట్టాలని చూస్తున్నారన్నారు. స్థానిక గిరిజనులు ప్రతిఘటిస్తున్నా ముందుకు వెళ్లడం శోచనీయమన్నారు.
రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో రెండు ప్రభుత్వాలు మారినా ఎంతమందికి ఉపాధి కల్పించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలను భ్రమల్లో పెట్టి మోసం చేయడం తగదని ప్రభుత్వానికి హితవు పలికారు. పరిశ్రమల అభివృద్ధిలో కీలకమైన పాత్ర కార్మికులది. విశాఖపట్నం ఎస్ఇజడ్లో హఠాత్తుగా రాత్రికి రాత్రి లాకౌట్ ప్రకటించడంతో 1000 మంది కార్మికులు వీధుల్లో పడ్డారన్నారు. ముఖ్యమంత్రి పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన రోజే వెయ్యి మంది కార్మికులు రోడ్డెక్కి మా పొట్ట కొట్టొద్దని పరిశ్రమ ముందు ధర్నా చేస్తే దానికి సమాధానం లేదన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు సగానికి సగం మూతపడే పరిస్థితికి వచ్చినా అనేక మందికి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్న పరిశ్రమలు మూతపడుతుంటే కొత్త పరిశ్రమలు ఎక్కడ నుంచి వస్తాయని ప్రశ్నించారు. బడా పారిశ్రామికవేత్తలకు అడ్డగోలు భూ పంపిణీ కార్యక్రమాలను నిలుపుదల చేయాలన్నారు. నేడు వ్యవస్థ సంక్షోభంలోకి పోయి పెట్టుబడులు ఎక్కడికక్కడ స్తంభించిపోతే జనాలను భ్రమలో పెట్టడానికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఈ రకమైన విధానాలను ప్రకటించి మోసం చేయొద్దని శ్రీనివాసరావు సూచించారు. సెజ్ పేరుతో రాష్ట్రంలో రెండున్నర లక్షల ఎకరాలు భూములను సేకరించగా అవన్నీ ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిల్లో పరిశ్రమలు పెట్టకపోతే రైతులకు తిరిగి ఇవ్వాలన్నారు. తుఫానుల సమయంలో కూడా వేట లేక ఉపాధి కరువై ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వేట నిషేధ పరిహారాన్ని తక్షణం విడుదల చేయాలని కాకినాడ జిల్లాలో ఏలేరు ఆధునీకరణ తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 8 నుంచి 15వ వరకు ప్రజాపోరు పేరుతో వారం రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై, అధిక ధరలకు వ్యతిరేకంగా నిరుద్యోగానికి వ్యతిరేకంగా, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, విశాఖ ఉక్కు పరిరక్షణ, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసి రాష్ట్రవ్యాప్తంగా మండల, జిల్లా కార్యాలయాల్లో ప్రజా పోరు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ ట్రూ ఆఫ్ చార్జీలు అనేది చట్టవిరుద్ధం. వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా చేపడుతున్నామన్నారు. జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.
నూతన మద్యం విధానంపై మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు ఇష్టారాజ్యంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. స్థానికులు, మహిళలు అనుమతులు తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేని చోట్ల ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం రాజశేఖర్, దువ్వ శేష బాబ్జి, కేఎస్ శ్రీనివాస్, కరణం ప్రసాదరావు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మహర్దశ

రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :**రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా బుధవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరం, తూరంగి, కొవ్వూరు, కొవ్వాడ, రేపూరు గ్రామాలలో నూతన రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మహర్దశ వస్తుంది అనడానికి ఈ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే నిదర్శనమని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పల్లెలు దేశానికి పట్టు కొమ్మలని గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ మంత్రి చిక్కాల వాసిరెడ్డి ఏసుదాసు నూరుకుర్తి వెంకటేశ్వరరావు పెంకే శ్రీనివాస్ బాబా ,కూటమి నాయకులు, జన సైనికులు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సాహిత్యానికి ఆద్యుడు మహర్షి వాల్మీకి

- డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం,తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిగురువుగా,ఆదికవిగా ప్రసిద్ధి చెందిన శ్రీమద్రామాయణ విరచితులు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాలలు వేసి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విరచిత రామాయణ కావ్యం నాటికి నేటికి మార్గదర్శకమని రామాయణంలో పొందుపరచిన పాత్రలను చిత్రించిన తీరు, వారి గొప్ప తనం, నడవడి ప్రతి ఒక్కరు తెలుసుకుని పాటించాలని అన్నారు. మానవ మనుగడ ఎలా ఉండాలో సూచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని, శ్రీ రాముడు, సీతా దేవి, హనుమంతుడు, రావణుడు వంటి పాత్రల ద్వారా జీవిత సత్యాలను ప్రపంచానికి చాటారని అన్నారు. హనుమంతుని భక్తి, మాటలనేర్పరితనం, శక్తి సామర్థ్యాలు విద్యార్థులు తెలుసు కోవాలని, శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు నైతికంగా అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలను జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇంచార్జ్ మూర్తి, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వివిఎస్ఎన్ కుమార్,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,గౌరీ ప్రియ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన వరహాలబాబు.



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :**నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా (ఏసిపి) వాసంశెట్టి వరహాల బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళంలో పనిచేసిన ఆయన బదిలీపై కాకినాడ వచ్చారు.గతంలో 2007 లో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా కాకినాడలో పని చేశారు.ఈ సందర్భంగా సెక్షన్ సూపరిండెంట్ రామశాస్త్రి,టిపిఎస్ లు రమణ, రామ్మోహన్, బాల సుబ్రహ్మణ్యం, జి1 సీతారాం, శ్యామ్, ఇతర సిబ్బంది ఆయనకి అభినందనలు తెలిపారు.

## తాసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**వై.రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 17:** వై రామవరం మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి గోపాల్ రావు వాల్మీకి చిత్ర పటానికిపూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెవెన్యూ సిబ్బంది అందరూ నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ను అందరూ చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.

## రైతులు పురుగుమందు వాడకం తగ్గించాలి-ఎన్.విజయ్ కుమార్




**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్17:**వ్యవసాయంలో రైతులు ఎరువులు,పురుగు మందులు తగ్గించి సహజ సిద్ధమైన జీవన ఎరువులు వాడటం శ్రేయస్కరం అని కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం శీల రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక రైతులు రువ్వులు ,పురుగుమందులు తగ్గించాలన్నారు. కషాయాలు, సహజ సిద్ధమైన జీవన ఎరువులతో నాణ్యమైన పంటలు పండించాలన్నారు. ఈ విధంగా పండించిన పంటను రైతులు సంఘాలుగా ఏర్పడి తమపంటను విక్రయించాలన్నారు. ఇలా పండించిన పంటకు మంచి మార్కెట్‌లో మంచి ధర పులుకుతుందన్నారు. అలాగే గిట్టుబాటు ధర వచ్చేలా ఎఫ్‌పీఓ (రైతు ఉత్పాదక సంఘం) వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కొత్త కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. అందులో భాగంగా సమీకృత వ్యవసాయ విధానాన్ని (ఐఎఫ్ఎస్ మోడల్) రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ, కడప డివిజన్ ఏడిఏ కె.బాబురావు,కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి అశోక్ ,గ్రామ వ్యవసాయ సహాయకులు యం.రామకృష్ణ ,రైతులు గరగ కొండలరావు,చిట్నీడి సత్యనారాయణ,చిట్నీడి సూర్య నారాయణ నల్లమిల్లి రామారెడ్డి, చిట్నీడి వెంకటరమణ , గుంటముక్కల సుబ్బారావు ,గుంటముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

## పల్లెల అభివృద్ధితోనే దేశప్రగతికి సోపానం





**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 17:**పల్లెల అభివృద్ధితోనే దేశ ప్రగతికి సోపానం అవుతుందని, దీనికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని మూలస్థానం, బడుగువానిలంక, మడికి, చెముడులంక, చొప్పెల్ల గ్రామలలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా రూ 1.37 కోట్లతో అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఇందులో మూలస్థానం ప్రధాన కాలువ వంతెనపై రూ. 10 లక్షలతోను, ఈ గ్రామ ఇందిరా కాలనీలో రూ. 27 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బడుగువానిలంకలో ఏటిగట్టు వద్ద రూ. 30 లక్షలతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మడికి శివారు చిలకలపాడులో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చెముడులంక శివారు గాంధీనగర్ లో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చొప్పెల్ల కాలనీలో రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ రోజు పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగిందన్నారు. గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విలవిలలాడాయని నేడు పండుగలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంట్లో చొరబడి 40 కాసుల బంగారం చోరీ



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 17:**ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో గల ఓ ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. స్థానిక ఎస్సై తో సిఐ విద్యాసాగర్, క్లూస్ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిటికెన సోమరాజు భార్య సీత కలిసి గత కొంతకాలంగా అనారోగ్యకారణంగా హైదరాబాదులో ఉంటున్నట్లు, ఎప్పటిలాగే సోమరాజు ఇంటి పనిమనిషి ఇల్లు శుభ్రపరచడానికి గురువారం ఉదయం వెళ్ళగా తలుపులు తీసి ఉండడం గమనించిన వెంటనే సదరు విషయాన్ని సోమరాజు అల్లుడు జానా మారుతి శివరాంకు తెలియపరిచారని, అతను ఇంటిని గమనించగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారన్నారు. రాత్రి సమయంలో తలుపులు పగలగొట్టి ఇంట్లోకి దొంగలు ప్రవేశించి బీరువాలో ఉన్న 40 కాసుల బంగారు ఆభరణాలు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. దీనిపై మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఏఎస్సై రమణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ద

## మద్యం దుకాణలు ఏర్పాటుకు నిబంధనలు పాటించాల్సిందేబీ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ 17:** మద్యం దుకాణాల ఏర్పాటుకు నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈనెల 14వ తేదీన మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ విధానంతో దుకాణాలకు నమోదైన దరఖాస్తులను ఎంపిక చేసిన విషయము తెలిసిందే. 16వ తేదీ నుంచి నూతన మద్య విధానం అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ పాలకొల్లు స్టేషన్ పరిధిలో 19 దుకాణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆయా మండలాలు ఆయా గ్రామాల్లో దుకాణాలు ఏర్పాటుకు నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.జాతీయ రహదారికి ఆనుకుని గ్రామీణ ప్రాంతాల్లో 220 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దేవాలయాలు విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# జిల్లా పంచాయతి అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక మృతి బాధాకరం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 17 :** జిల్లా పంచాయతి అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపివొ శ్రీనివాస రావు మృతికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, ఇతర జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది నివాళులు అర్పించారు. అంతకు ముందు డెల్టా హాస్పిటల్ కి వెళ్ళిన కలెక్టర్ ప్రశాంతి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కలక్టరేట్ లో నిర్వహించిన సంతాప సభలో కలెక్టర్ పి ప్రశాంతి తన సందేశంలో ఎంతో సౌమ్యుడు మంచితనం కలిగిన వ్యక్తిగా శ్రీనివాస రావు తగిన గుర్తింపు కలిగి ఉన్నారన్నారు. నిబద్ధత, అధికారిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం, ఉన్నతాధికారులు ఆదేశాలను అనుసరించి పనులు చేపట్టేందుకు ఎప్పుడూ ముందు ఉండే శ్రీనివాస్ మృతి వారి కుటుంబానికి, జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. శ్రీనివాసరావు ఈ ఏడాది సెప్టెంబరు 30 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది.

గతంలో విశాఖపట్నం సమగ్ర శిక్ష, ఎడిషనల్ కోఆర్డి నేటర్ గా పని చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాకు బదలీపై రావడం జరిగిందన్నారు. తొలుత 1999 వ సంవత్సరంలో ముమ్మిడివరంలో ఎంపి డిఓ గా ప్రభుత్వ సర్వీస్ లో జాయిన్ అవ్వడం జరిగిందనీ తెలిపారు. తదుపరి పెద్దాపురం ఎంపిడిఓ గా, విశాఖపట్నంలో జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ గా, డిప్యూటీ సీఈఓ గా, డ్వామా పిడి గా విశాఖపట్నంలో విధులు నిర్వహించి ఆయా పదవులకి వన్నె తెచ్చిన వ్యక్తి శ్రీనివాసరావు అని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు మాట్లాడుతూ నిన్న రాత్రి గుండె పోటుతో డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం డి పివో మృతి చెందారన్నారు. కలెక్టరు, జాయింట్ కలెక్టర్, తాను, ఇతర అధికారులు హాస్పిటల్ కి వెళ్ళి నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ , జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు, సిపివో ఎల్. అప్పలకొండ పలువురు జిల్లా అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు.

## కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా డ్రైనేజీ పరిస్థితి.





**మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది,పనితీరుకు నిదర్శనం**

**ప్రజలు నిత్యం ఆటోలు, బస్సులు ఎక్కి దిగే ప్రదేశం**

**అమలాపురం టౌన్, పెన్ పవర్ అక్టోబర్ 17**:అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం పరిధిలోని ప్రముఖ హాస్పిటల్ కిమ్స్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ నుంచి వచ్చే,దుర్గంధంతో పరిసర ప్రాంత ప్రజలు, తో పాటు అనారోగ్యంతో నిత్యం వైద్యం కోసం కిమ్స్ హాస్పిటల్ కి , వచ్చే పేషెంట్లు, హాస్పిటల్లో వైద్యం తీసుకుంటున్న వారిని పలకరించేందుకు, బస్సులలో మరియు ఆటోలో వచ్చిన బంధువులు దిగే రద్దీపదేశం ఈ ప్రదేశం నుంచి హాస్పిటల్ నుంచి వచ్చే పేషెంట్లను, మరియు ప్యాసింజర్లను బస్టాండ్ తీసుకువెళ్లడానికి ఆటోలు నిలిపే ప్రదేశం కావడం గమనార్హం అటువంటి ప్రదేశంలో ఉన్న డ్రైనేజీ లో విపరీతంగా చెత్త పేరుకుపోయి కుళ్ళిన చెత్త నుండి భరించలేని దుర్వాసన వస్తుందని బ్రతుకుతెరువు కోసం భరించవలసి వస్తుందని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బస్సు కోసం ఆటోల కోసం ఎదురుచూసే, ప్రజలు దుర్వాసన వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక వ్యాపారస్తులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచండి అంటూ ప్రచార ఆర్భాటాలే తప్ప మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పనితీరు కు ఇది పెద్ద నిదర్శనమని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి డ్రైనేజీ శుభ్రపరచాలని స్థానిక ప్రజలు, ఆటో కార్మికులు, కోరుతున్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం: కలెక్టర్ నాగరాణి

- ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -17:**రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని, రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలును, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు, సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని వాల్మీకి జీవిత చరిత్ర తెలియచేస్తుందన్నారు. మహనీయులు వాల్మీకి జీవితాన్ని మనం ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. మొట్ట




మొదటి శ్లోకం మనకు అందించిన మహనీయుడు మన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ఆదికవి వాల్మీకి రామాయణంలో దాదాపు ఇరభై నాలుగు వేల శ్లోకాలు రాశారని, అందరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలన్నారు. వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు.తొలుత వసతి గృహాల విద్యార్థులు స్వర్ణ కుమారి, ఏసు వాల్మీకి జీవిత చరిత్రను క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమానికి జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె.ఎస్ ఎస్ గణపతిరావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు

**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్17:**గ్రామ గ్రామాన ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులు ఈ నెల 19 నుండి జరగనున్నాయని కాజులూరు మండల తహాశీల్దార్ ఎల్.శివకుమార్ తెలిపారు.19వ తేదీన ఉదయం 10 గంటల నుండి 2గంటల వరకు జగన్నాథగిరి గ్రామ పంచాయతీలో తహాశీల్దార్ ఆధ్వర్యంలో జరుగుతుంది. రైతులు తప్పని సరిగా ప్రభుత్వ రెవెన్యూ సదస్సులకు తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.రీ సర్వే సమయంలో భూములకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు,సర్వే నంబర్లు,పేర్లు నమోదు,ఫోన్ నెంబర్లు ఇతరత్రా ఏమైన తప్పుల తడకలు ఉన్నట్లైతే మీ గ్రామంలో నిర్వహించు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు.సదరు రైతులు దరఖాస్తు చేసుకుంటే వాటిని సరిచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం నకలు,ఆధార్ కార్డు నకలు, రిజిష్టర్ డాక్యుమెంట్ నకలు,ఫోన్ నెంబర్,పాస్‌పోర్టు సైజ్ ఫొటో దరఖాస్తుకు జతపరచి భూ యజమానులు,రైతులు సంబంధిత వీఆర్వోలకు అందజేయాలని సూచించారు.

## రైతు ప్రయోజనాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి: జెసి రాహుల్ కుమార్ రెడ్డి

డ్రైనేజీ పనులను పరిశీలించిన జెసి





**పోడూరు పెన్ పవర్ అక్టోబర్ 17:**రైతులు ప్రజాప్రయోజనాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ జెసిపి రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ నరసాపురం మండలం దర్భరేవు డ్రైన్ కు సంబంధించి రూ.23 లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు, యలమంచిలి మండలం కాజా అవుట్ ఫాల్ స్లూయిజ్ కు సంబంధించి రూ.20 లక్షలతో చేపట్టిన షట్టర్ పనులు, రుస్తుం బాధ మీడియం డ్రైన్, నత్తలావ మైనర్ డ్రైన్ కు సంబంధించి రూ.7.70 లక్షలు, బియ్యపు తిప్ప గ్రామంలో నల్లిక్రిక్ బండ్ పనులు రూ.12 లక్షలతో చేపట్టిన పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధించిన శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పనులకు సంబంధించిన నిధులను గత సంవత్సరం నవంబర్ నెలలో పూర్వపు కలెక్టర్ ఎమర్జెన్సీ నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని ఇరిగేషన్ శాఖ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి వివరించారు.ఈ పర్యటనలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం తాహసిల్దార్ టి.రాజేశ్వరి, పాలకొల్లు తహసిల్దార్ వై.దుర్గాకిషోర్, గోదావరి హెడ్ వర్క్ డివిజన్ కె.కాశీ విశ్వేశ్వరరావు, డ్రైనేజీ సిహెచ్ సత్యనారాయణ, కన్జర్వెన్సీ ఏఈ సుబ్బారావు, జె. ఈ కె. పావణ్య తదితరులు ఉన్నారు.



# దివ్యాంగులు సదరన్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ నాగరాణి

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -17:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేసే సదరన్ శిబిరాలను దివ్యాంగులు సద్విని చేసుకుని సదరన్ ధ్రువపత్రాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.దివ్యాంగులకు ఇబ్బంది లేని విధంగా క్యాంపులలో సౌకర్యాలను కల్పించాలని, అత్యంత పారదర్శకంగా క్యాంపులు నిర్వహణ ఉండాలని కలెక్టర్ సూచించారు.తణుకు జిల్లా ఆస్పత్రిలో ఎముకలు, కండరాలు వైకల్యం, కంటి వైకల్యం, మూగ, చెవుడు వైకల్యం, మానసిక వికలాంగత్వ పరీక్షలకు మంగళ,శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి, భీమవరం ఏరియా ఆసుపత్రి,నరసాపురం ఏరియా ఆసుపత్రి,పాలకొల్లు ఏరియా ఆసుపత్రి,ఆకివీడు సిహెచ్సి,ఆచంట సిహెచ్సిలో దివ్యాంగులు సదరన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యతకు చర్యలు: డిఆర్ఓ ఉదయ భాస్కరరావు



**పోడూరు పెన్ పవర్ అక్టోబర్ 17 :** సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన అక్షరాస్యతకు ఉల్లాస్ కార్యక్రమం అమలకు చర్యలు తీసుకుంటుందని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) జె.ఉదయభాస్కరరావు అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్లో జిల్లాస్థాయి కన్వర్జెన్సీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే నైట్ వాచ్మెన్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలన్నారు. సాయంత్రం ప్రైమరీ స్కూల్స్ భవనాల్లో తరగతులను నిర్వహించాలని, ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సెక్రెటరీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని తెలిపారు మండలాల వారిగా అక్షరాస్యత లక్ష్యాలను నిర్దేశించి ప్రైమరీ స్కూల్స్ భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణ ఇవ్వాలని కోరారు. జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీరు టీచర్లు ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునే వారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు.సమావేశంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జి.సిహెచ్.ప్రభాకర్, కమిటీ సభ్యులు డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఈవో జి.నాగమణి, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, డి పి ఆర్ ఓ టీ.నాగేశ్వరరావు, డిపిఓ బి.అరుణశ్రీ , జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చి.పల్లవిశ్రీని ఆశీర్వదించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 17:** చి.పల్లవిశ్రీ ఓణి వేడుక జరిగిన సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం ఆమెను ఆశీర్వదించారు. ఆలమూరు మండలం చెముడు లంక గ్రామానికి చెందిన ఎన్నారై రాయుడు వెంకటేశ్వరరావు సోదరుడు రాయుడు రామకృష్ణ ప్రసన్నలక్ష్మి దంపతులు కుమార్తె రాయుడు పల్లవిశ్రీ ఓణీ వేడుక బుధవారం కడియం జివిఆర్ పంక్షన్ హాలులో జరిగిన విషయం తెలిసిందే. గురువారం చెముడులంకలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాయుడు గోపాలకృష్ణ నిర్మించిన భక్తి మందిరంలో చి. పల్లవి శ్రీ కి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి సత్యానందం, గుండుమళ్ల రాంబాబు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్పిసిఏ ఆశ్రయంలో ఉన్న పశువుల ఆలనాపాలన ప్రత్యేక దృష్టిసారించాలి





- అధికారులకు కలెక్టర్ ఆదేశం

**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17:** జంతు హింసా నివారణ సంఘం ఆశ్రయంలో ఉన్న పశువుల పోషణ,ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మున్సిపల్, పశుసంవర్ధన, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి కాకినాడ లోని జంతు హింసా నివారణ సంఘం (ఎస్.పి.సి.ఏ) నిర్వహణ అంశాలపై సమీక్షించారు. ఇటీవల తరచుగా వర్షాల కురుస్తూ చిత్తడి వాతావరణం నెలకొంటున్న నేపధ్యంలో ఎస్పిసిఏ ఆశ్రయంలో ఉన్న పశువుల ఆలనాపాలన ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి వ్యాధులు సోకకుండా చూడాలని, తగిన పరిమాణంలో పశువులకు దానా సరఫరా చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రస్తుతం ఎస్పిసిఏ నిర్వహిస్తున్న తీరుపై పరిశీలన అధికారిగా జాయింట్ కలెక్టర్ ను నియమించామని, లోపాల సవరణ, సమర్థ నిర్వహణ అంశాలపై సూచనలతో ఈ నెల 24వ తేదీలోగా నివేదిక సమర్పించాలని కోరినట్లు ఆయన తెలియజేశారు.ఎస్పిసిఏ ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, షాపుల అద్దెల ద్వారా ఎస్పిసిఏకు రావలసిన ఆదాయాలను సక్రమంగా వసూలు చేయాలని కాకినాడ మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఎస్పిసిఏ ఆశ్రయంలో ఉన్న పశు పక్ష్యాదుల ఆలనా పాలనకు చేపడతున్న చర్యలపై జంతుప్రేమికులకు వివరించి అపోహలకు, ఆందోళనలకు గురికుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిప్యూటీ కమీషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డా.పృధ్వి, పశుసంవర్ధక శాఖ జెడి డా.సూర్యప్రకాషరావు, కాకినాడ అర్బన్ తహశిల్దారు జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు గురి కావొద్దు

గంగవరం ఎస్సై భూషణం





**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 17:** యుక్త వయసులో ఉన్న యువతి యువకులు ప్రలోభాలకు గురి కాకూడదని గంగవరం ఎస్సై డి .భూషణం సూచించారు. గురువారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినిలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలైన గంజాయి నాటు సారా డ్రగ్స్ తదితర వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు వివరించారు. మాదకద్రవ్యాలు వాడకం వల్ల కలిగే ఇబ్బందులను విద్యార్థులు ఇళ్ళకు వెళ్ళినప్పుడు తల్లిదండ్రులకు మిగిలిన కుటుంబ సభ్యులకు స్నేహితులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా, శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు ఎమ్మెల్యే పితాని

అంగన్వాడి కేంద్ర భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని





**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -17:**
మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.పోడూరు మండలం పండితవిల్లూరులో ఎస్సీ ఏరియా బీసీ ఏరియాలో 27 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతను తగ్గించేందుకు స్త్రీలు, బాలికలు పౌష్టికాహారం తో పాటు మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రీ స్కూల్ ద్వారా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామ సర్పంచి ఇళ్ళ లక్ష్మీ చంద్రిక, ఎంపీపీ కుసుమే సుమంగలి, మాజీ సర్పంచ్ కోరిపల్లి రామచంద్ర రావు, జనసేన మండల అధ్యక్షులు రావి హరీష్ బాబు,క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ బాబు, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గణపతినీడి రామమోహన్, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు నామాల శ్రీనివాస్, నెక్కంటి సుబ్బారాయుడు, ఎమ్మార్వో ,ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఉపశమన పరిహారం ఇప్పించండి

- డోకుబుర్ర భద్రం మాస్టారు



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 17 :** అట్రాసిటీ చట్టప్రకారం బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా రావలసిన ఉపశమన పరిహారం ఇప్పించాలని దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ వేదిక అధ్యక్షులు డోకుబుర్ర భద్రం మాస్టారు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టప్రకారం ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాలకు అనగా కరప మండలం గురజానపల్లి ఎస్సి పేటకు చెందిన రాముల మల్లేశ్వరి అలియాస్ బొడ్డు మల్లేశ్వరి 2018 సంవత్సరంలో బీసీ వర్గానికి చెందిన వారి చేతిలో మరణించినదని.మల్లేశ్వరి కుమార్తె మైనర్ బాలిక రాములు చిన్నారికి గార్డియన్ గా మల్లేశ్వరి తల్లి అయిన రాముల కుమారిని పెడుతూ ప్రభుత్వంవారు గతంలో ఇంటి పట్టాను మంజూరు చేసారని అన్నారు. ఆ విధంగానే అట్రాసిటీ చట్టప్రకారం రావలసిన ఉపశమన పరిహారం (రిలీఫ్ కాంపన్సేషన్)అగ్రికల్చర్ ల్యాండ్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇదే సందర్భంలో కాకినాడ జగన్నాథపురం ఘాటీ సెంటర్ ప్రాంతంలో మద్యం షాపులకు అనుమతి ఇయ్యరాదని కలెక్టర్ ని కలసి వినతిపత్రం ఇచ్చారు. ఈ ప్రాంతం కోటిపల్లి రామచంద్రపురం ప్రజలకు బస్ స్టాప్ గాను, జీఎంసీ బాలయోగి నగరపాలక ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, పురాతన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం ,జాతీయ నాయకుల విగ్రహాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగానే ఆంధ్ర పాలిటెక్నిక్, ఎంఎస్ఎన్ చారిటీస్ హై స్కూల్ ఎంఎస్ఎన్ డిగ్రీ ,జూనియర్ కళాశాల విద్యార్థులు కాలేజీలకు పాఠశాలకు వెళ్లే మార్గమని, ముగ్గు పేట,ఇందిరా కాలనీ ,గాయత్రి నగర్, బాపూజీ నగర్, రెల్లి వీధి, మేకా నారాయణమ్మ తోట, తూరంగి గ్రామస్తులకు ప్రధాన రహదారి మార్గం కూడా ఈ ఘాటీ సెంటర్ కావడం వల్ల ఈ ప్రాంతానికి మద్యం షాపు గాని మంజూరు చేస్తే ఇటు విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు నివాస ప్రాంతాల వారికి కాకినాడ నుంచి రామచంద్రపురం కోటిపల్లి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంటుందని దళిత గిరిజన బీసీ ముస్లిం ఐక్యవేదిక తరపున కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నందిక వీరబాబు, ఆవు పాటీ ఉమాశంకర్,షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ




**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్17:** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం రామచంద్రపురం మండల పరిధిలోని పలు అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీలకు సంబంధించిన పనులకు ఆయన భూమిపూజ చేశారు.ధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ గురువారం మండల పరిధిలోని ఓదూరు, చోడవరం, నరసరావుపేట, యనమదల,తదితర గ్రామాల్లో ఆయన శంకుస్థాపన చేశారు.ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు,కూటమి నాయకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశ ప్రగతి సాధనగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే పితాని

పండితవిల్లూరు పల్లె పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పితాని





**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -17:**
గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర దేశ ప్రగతి సాధనగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పల్లె పండుగ గ్రామపంచాయతీ వారోత్సవాల్లో భాగంగా పోడూరు మండలం పండిత విల్లూరులో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ.15 లక్షలతో సీసీ రోడ్లకు డ్రైనేజీలకు ,వాటర్ వర్క్ కు 3 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు సమంగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఒక ప్రజాస్వామ్యవాదిగా భావించే వ్యక్తినని అన్నారు. కానీ గత ప్రభుత్వ ప్రశ్నించే గొంతుక ను భయభ్రాంతులు చేసేందుకు గోడలు దూకి పోలీసులు వచ్చేవారని గుర్తు చేశారు. మాది ప్రజాస్వామ్య పాలనని ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలు ఉంటాయని అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు. అలాగే భూ సర్వేలో డ్రోన్ తో సర్వే చేసి రాళ్లపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేసుకున్నారని భూ యజమానులకు అన్యాయం జరిగిందని ఫిర్యాదుల మేరకు గ్రామసభలు నిర్వహించ భూహక్కుదారునికి న్యాయం చేస్తామని అన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ ఇళ్ళ లక్ష్మీ చంద్రిక, ఎంపీపీ కుసుమే సుమంగలి, మాజీ సర్పంచ్ కోరిపల్లి రామచంద్ర రావు, జనసేన మండల అధ్యక్షులు రావి హరీష్ బాబు,క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ బాబు, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గణపతినీడి రామమోహన్, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు నామాల శ్రీనివాస్, నెక్కంటి సుబ్బారాయుడు, ఎమ్మార్వో ,ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.